# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,30 జూన్ 2024




## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు బడేటి,పత్సమట్ల





**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేసిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),అదే విధంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి అభినందనలు తెలియజేసిన ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు.

## మంత్రి లోకేష్‌కు మాజీ ఎమ్మెల్సీ అంగర శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:**గీత కార్మికుల సమస్యల మీద,వెనక బడినవర్గాలమీదమరింత శ్రద్ధచూపాలనియువ నాయకులు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు కోరారు.మంత్రిని సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# 1న 2.68 వేల మంది లబ్దిదారులకు ఎన్టీఆర్ పెన్షన్

### – రూ.182.73 పంపిణీ
### – ఉదయం 6 గంటల నుండే అందజేత

**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జులై, 1 వ తేదీన 2 లక్షల68 వేల353 మందికి 182.73 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. కలెక్టరేట్‌లో శనివారం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ వివరాలను పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జులై 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిరోజే నూరు శాతం పెన్షన్ల పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెన్షన్లను లబ్దిదారుల ఇంటింటికీ గ్రామ,వార్డ్ సచివాలయాలు సిబ్బంది వెళ్లి అందజేస్తారన్నారు. ఒకొక్క సిబ్బంది 50 మందికి పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. ఇందుకోసం 4539 మంది సచివాలయ సిబ్బందితో పాటు, 826 మంది వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులను కేటాయించడం జరిగిందన్నారు.పెన్షన్ల మొత్తాన్ని ఇప్పటికే బ్యాంకుల నుండి తీసుకోవడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాలలో పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి



కేంద్రీకరించామన్నారు. పెన్షన్లదారులకు పెన్షన్‌తో పాటు పెన్షన్ రసీదు, రాష్ట్ర ముఖ్యమంత్రి పెన్షన్దారులను ఉద్దేశించిన ముద్రించిన లేఖను అందిస్తారన్నారు. జులై 1వ తేదీ ఉదయం 5.30 ని.ల నుండే పెన్షన్ పంపిణీకి క్షేత్రస్థాయిలో వస్తారని, మొదటి పెన్షన్‌ను ఉదయం 6 గంటలకల్లా అందిస్తారన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు,డిపిఓతూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, ప్రభృతులు పాల్గొన్నారు.

# సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

### – అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ సి నాగరాణి రెవిన్యూ, ఇరిగేషన్, అగ్రికల్చర్, విద్య, ఆరోగ్య, సాంఘిక సంక్షేమం, పౌరసరఫరాల శాఖల అధికారులతో శనివారం విడివిడిగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమని, ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జూలై 1వ తేదీన నూరు శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు.ఎక్కడచిన్నపొరపాటుజరగడానికి వీలులేదన్నారు. అత్యంత పక్కాగా పెన్షన్ల పంపిణీ జరిగేలా అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరును వేగవంతం చేయాలన్నారు. వీఆర్వోల ద్వారా ఇంటింటి సర్వే చేయించి వారి కులము, మొబైల్ నెంబర్ తదితర పూర్తి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలన్నారు. తహశీల్దార్ వెరిఫికేషన్



అనంతరం కుల ధ్రువీకరణ పత్రాలను సచివాలయల ద్వారా పొందవచ్చునని తెలిపారు. విద్యాలయాల్లో నిజంగా అర్హులైన వారికి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిపోయిన సీట్ల విషయంలో నిజంగా అవసరమైన వారికి సీట్లను కేటాయించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్లుత్వరగాఅందించాలన్నారు.జిల్లాలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో మంచినీరు ట్యాంకుల క్లోరినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఆర్డీవోలు,పలువురు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ట్రైనీ ఐఎఎస్‌లు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాపర్యటనలో భాగంగా శనివారం ఏలూరు చేరుకున్న ఎపి ట్రైనీ ఐఎఎస్‌లు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్విని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఎపికి చెందిన 2023 బ్యాచ్‌కు చెందిన 6 గురుఐఎఎస్‌ట్రైనీ బృందంలో సిహెచ్.కళ్యాణి (కర్నూలు), దామెర హిమ వంశీ(చిత్తూరు), పవార్ స్వప్నిల్ జగన్నాథ్ (గుంటూరు), బొల్లిపల్లివినూత్న (అనంతపూర్), హెచ్‌ఎస్‌భావన(కాకినాడ), శుభమ్ నోఖ్వాల్(యన్.టి.ఆర్. జిల్లా) ఉన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ మంచిపాలనను ప్రజలకు అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేయాలని యువ ఐఎఎస్‌లకు ఉద్బోధించారు. మంచి పాలనాదక్షులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ట్రైనీ ఐఎఎస్ బృందం పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు వెళ్లారు.

## వెంకన్న సేవలో జడ్పీ చైర్మన్ పద్మశ్రీ దంపతులు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**రాష్ట్రదేవాలయాల్లోప్రముఖ దేవాల యమైన చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ దంపతులు విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుగా ప్రదక్షిణ అనంతరం స్వామివారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరంఆలయ ముఖమండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ క్రమంలోఆలయ డిఈఓ, ఏ ఈ ఓమెట్లపల్లి దుర్గారావు, నటరాజ్, ద్వారకాతిరుమల జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్‌ను తనఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 19 వ వార్డులో బి.సి బాలుర హాస్టల్ ను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ తనిఖీల్లో భాగంగా హాస్టల్ పరిసర ప్రాంతాలను విద్యార్థుల పడకగ దులను, భోజనశాలను, మరుగుదొడ్లను, స్నానాలు గదులను పరిశీలించి వాటర్ క్లోరినేషన్ చెక్ చేసి త్రాగునీరు సక్రమముగా ఉన్నదని నిర్ధారించియున్నారు. సంబంధిత హాస్టల్ వార్డెన్ వారికి సీజనల్ వ్యాధులు విద్యార్థులకు సోకకుండా ప్రతిరోజు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.హాస్టల్ పరిసర ప్రాంతాల యందు మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులచే దోమల నివారణకు ఆయిల్స్ స్ప్రేయింగ్, బ్లీచింగ్ చల్లించారు.పట్టణ ప్రజలందరూ కూడా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగవలసినదిగాను, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచుకోవలసినదిగాను సూచించా రు. పైప్ లైన్ లీకేజి,శానిటేషన్ సంబందిత సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఈ కార్యాలయ హెల్ప్ లైన్ నెంబర్: 08814-273332కు కాల్ చేయవలసినదిగా సూచించినారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ఇంజనీర్ సునీల్,శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ అప్పారావు, శానిటరీ మేస్త్రిలు,శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి వేదిక

### – అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి.మంగకుమారి

**ఏలూరు,మేజర్ న్యూస్:** సామరస్యంగా కోర్టు కేసుల నుండి విముక్తి పొందడానికి జాతీయ లోక్ అధాలత్ కక్షిదారులకు మంచి వేదికని అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి.మంగకుమారి తెలిపారు. శనివారం ఏలూరు జిల్లా కోర్టులో నిర్వహిస్తున్న జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమానికి ముందు న్యాయసేవాసదన్ భవనంలో జాతీయ లోక్ అధాలత్‌పై న్యాయ విజ్ఞాన సదస్సును ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ అధ్యక్షత వహించారు.

ఈ సదస్సులో అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి.మంగకుమారి మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకొకసారి జాతీయ లోక్ అధాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుకోకుండా పరిస్థితుల ప్రబావం వల్ల కోర్టుకేసుల్లో వున్న కక్షిదారులు కోర్టు కేసునుండి విముక్తిపొంది ప్రశాంతమైన జీవనాన్ని సాగించడానికి జాతీయ లోక్ అధాలత్ ఎంతగానోతోడ్పాటు వుంటుంద న్నారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్‌డివిజన్) ఐ.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అధాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారానికి



ముందుకువచ్చినవారందరికిఅభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ జడ్జి(సీనియర్‌డివిజన్) కె.కె.వి.బుల్లి కృష్ణ,ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, జాతీయ లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి భార్యకు నష్టపరిహారం కింద నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీద్వారా రూ. 37 లక్షల నష్టపరిహారం చెక్కును అడ్మినిస్ట్రేషన్ జడ్జి పి.మంగకుమారి అందజేశారు. కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జి రాజేశ్వరి కక్షిదారులు, న్యాయవాదులు, బార్ అసోషియేషన్అధ్యక్షులు అబ్బినేని విజయ్ కుమార్,సుబ్బారావు,కక్షి దారులు,న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# పించన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి





**భీమవరం,మేజర్ న్యూస్:** వెలగపూడి సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం పెన్షన్ల పంపిణీ,తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి ప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఓ జె.ఉదయ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వివరిస్తూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై ఒకటో తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం ఉన్నమన్నారు. ఒకటో తేదీనే 100 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఇందుకు సంబంధించి బ్యాంకు నుండి నగదును కూడా విత్ డ్రా చేయడం జరిగింది అని వివరించారు.వీడియో కాన్ఫరెన్సో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, డిఆర్డిఏ పిడి డి ఆర్ డి ఎ పి డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాధికారి కేసిహెచ్ అప్పారావు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ఏ నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

### – ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మణేశ్వరం గ్రామ పంచాయితీకి సంబంధించి, వివిధ శాఖల అధికారులతో, ఎమ్మెల్యే కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, పంచాయతీలలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలనిఅన్నారు.ముఖ్యంగా త్రాగునీరు విషయంలో జాగ్రత్త వహించాలని, పైపులైన్ లికేజిలను అరికట్టాలని, మంచినీటి చెరువులో ఎప్పటికప్పుడు నీటి మట్టాన్ని సరిచూసుకుని, పూర్తి శుద్ది జలాలను ప్రజలకు అందించాలని ఆర్.డబ్ల్యూ అధికారులకు సూచించారు.వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా విద్యుత్ అధికారులు ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, వేలాడే విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని



విధ్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. అధికారులు పనిలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో లక్ష్మణేశ్వరం గ్రామ సర్పంచ్ తిరుమాని వెంకటరాజు,ఆర్.డబ్ల్యూ.ఎస్. డి.ఇ. శ్రీనివాసరావు, జె.ఇ.లోకేష్ , విఆర్ఓ చిరంజీవి, విద్యుత్ ఏ.ఇ.కె.సుధాకర్, గ్రామ సెక్రటరీ వైవి.సత్యనారాయణ,వివిధశాఖల అధికారులు ఏ.ఎన్.ఎంలు, సచివాలయం,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల ప్రశంసలు



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజా మన్ననలు పొందుతారని ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ బిక్షాలు అన్నారు. స్థానిక గ్రామపంచాయతీలో బిల్ కలెక్టర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన యామాల ప్రకాశరావు దంపతులను కార్యాలయ సిబ్బంది చాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ మురళి గంగాధరరావు మాట్లాడుతూ 36 సంవత్సరాల పదవీకాలంలో ఎటువంటి రిమార్కులు లేకుండా ఆరోగ్యంతో పదవీ విరమణ చేయడం ఎంతో ప్రశంసనీయమన్నారు. శేషజీవితం ఆరోగ్యవంతంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి దూలం లక్ష్మీనారాయణ , కార్యదర్శులు జి రమేష్ ,వై శ్యాంసుందర్ ,ఎంపీడీవో సిబ్బంది ఎం నాగేశ్వరరావు, సుబ్బారావు,సచివాలయ సిబ్బంది,బంధుమిత్రులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, గంజాయి నియంత్రణపై పటిష్ఠ చర్యలు

### – సెబ్ అధికారులకు జిల్లా కలెక్టర్ హితవు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో నాటుసారా, గంజాయి నియంత్రణపై పూర్తిస్థాయిలో నిఘావుంచి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి సెబ్ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో సెబ్ జాయింట్ డైరెక్టర్ యన్. సూర్యచంద్రరావు, వారి సిబ్బంది, జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా, వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అటువంటి చర్యలకు పాల్పడే వారిని నియంత్రించాలని సూచించారు.

## అధికారులు చిత్తశుద్ధితో పని చెయ్యాలి

### – గ్రామాల్లో ఎమ్మెల్యే చింతమనేని సుడిగాలి పర్యటన



**పెదవేగి,మేజర్‌న్యూస్:** దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో ఎంతోకాలంగా పారిశుధ్యం,నీటిసరఫరా,రోడ్ల మరమ్మత్తులు సహా అనేక సమస్యలు పెండింగ్ లో ఉండి పోయాయని వాటిపై చర్యలు చేపట్టాలని ఇటీవల సంబంధిత అధికారులకు సూచించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. శనివారం ఉదయం పెదవేగి మండలంలోని కొప్పాక, పినకడిమి సహా పలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గ్రామాల్లో పేరుకు పోతున్న చెత్తను తరలించకపోవడం,రోడ్లు అధ్వాన్నంగా ఉండి, వర్షాకాలంలో డ్రెయిన్లు పూడుకు పోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అధికారులు తగిన చర్యలు తీసుకోక పోవటం పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. గత 5ఏళ్లుగా అవినీతి ప్రభుత్వంలో చేసిన అధికారులు సిబ్బందికి ప్రజల సమస్యలు పట్టించుకోక పోవడం అలవాటుగా మారిందని, కానీ ఇది కూటమి ప్రభుత్వం అనేది ప్రజల ప్రభుత్వం అని, ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించేలా సత్వరమే చర్యలు తీసుకోకపోతే అటువంటి అధికారులను ఉపేక్షించం అని ప్రభాకర్ హెచ్చరించారు.

## అంగన్వాడీలకు న్యాయం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తమ న్యాయమైన కోరికల కోసం గత ప్రభుత్వంలో సమ్మె చేసిన అంగన్వాడీలకు న్యాయం చేస్తామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శ్రీనివాస్‌ను అంగన్వాడి సంఘ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తూ గర్భిణులు బాలింతల ఆరోగ్యం కోసం నిరంతరం పాటుపడుతున్న అంగన్వాడీలకు తగిన గుర్తింపు ఉంటుందని ప్రభుత్వం దృష్టికి అంగన్వాడీ సమస్యలను తీసుకువెళ్తామన్నారు. రాష్ట్రం ఆర్థికంగా వెనకబాటుతనంగా ఉన్న కారణంగా న్యాయం చేసేందుకు కొంచెం సమయం పట్టిన అంగన్వాడీలు ప్రజల సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘ నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4వ తేదీన నూజివీడులో మామిడి రైతులు,అధికారులతో సమావేశం

**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు పరిసర ప్రాంతాల్లో రైతులకు, వ్యాపారస్తులకు ఉపయోగపడే విధంగా మామిడి మార్కెట్ ఏర్పాటు, మామిడి ఎగుమతులకు గల అవకాశములను చర్చించుటకుగాను జూలై, 4వ తేది గురువారం నూజివీడు మార్కెట్ యార్డ్ లో సమావేశం ఏర్పాటు చేయడమైనదని నూజివీడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. నూజివీడు,ఆగిరిపల్లి, విసన్నపేట,తిరువూరు ,మైలవరం,ముసునూరు,చాట్రాయి, రెడ్డిగూడెం,నున్న,ఏ.కొండూరు,పరిసర ప్రాంత మామిడి రైతు సోదరులు,మామిడి ఎగుమతిదారులతో జూలై 4వ తేదీ ఉదయం 11 గంటలకు నూజివీడు మార్కెట్ యార్డ్లో గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యములో రైతులు, వ్యాపారస్తులు, ఉద్యాన,మార్కెటింగ్ శాఖ అధికారులతో సమావేశము ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# చేనేత కార్మిక సంఘం నేత కోటేశ్వరరావు మృతికి సంతాపం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులు తమ్మ చిట్టి కోటేశ్వరరావు (85) వారి స్వగ్రామం పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామంలో మృతి చెందారు. ఆయన మృతి చేనేత కార్మిక ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు తమ్మ చిట్టి కోటేశ్వరరావు ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా చేనేత కార్మిక ఉద్యమానికి ప్రజాతంత్ర ఉద్యమానికి విశ్వాసంతో పనిచేశారని కొనియాడారు. ఉమ్మడి జిల్లలోని దగ్గులూరులో ప్రజాతంత్ర ఉద్యమానికి తీవ్రంగా కృషి చేశారని ఆదిశేషు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

## – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి చెప్పారు. జులై, 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ సచివాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో జులై 1వ తేదీ ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని,1వ తేదీనే 90 నుండి 95 శాతం మేర పెన్షన్లు పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. గిరిజన మండలాల్లో పెన్షన్ల పంపిణీకి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమాన్ని ఎటువంటి అలసత్వం లేకుండా నిర్వహించాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ




కె.సుబ్బారావు,డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారిఆర్.విజయరాజు,జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకటకృష్ణ,ఎల్డిఎం నీలాద్రి,ప్రభృతులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు అభినందన సత్కారం

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు శాఖలో వివిధ విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమమును నిర్వహించిన ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఏలూరు జిల్లా పరిధిలో శనివారం పదవి విరమణ సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పదవి విరమణ చేసిన ఎ.జగజ్జీవన్ రామ్ ఎస్ఐ డిఎస్‌బి ఏలూరు,చి.పి.సి.శేఖరరావుఎస్ఐ వీఆర్ ఏలూరు, చి.వి.నాగేశ్వరరావు ఎస్ఐ వీఆర్ ఏలూరు,ఎస్.రాధా కృష్ణా రెడ్డి ఎస్ఐ సీసీఎస్ పీఎస్ ఏలూరు, పి.జోసెఫ్ ఎఎస్ఐ మండవల్లి పిఎస్,జి.దిలీప్ కుమార్,ఎఎస్ఐ ట్రాఫిక్ పిఎస్ ఏలూరు. వి.ఇ.వి.ఆర్.వర్మ ఎఆర్ఎస్ఐ, డిఎఆర్ ఏలూరు,జి.నరసింహారావు ఎఎస్ఐ నూజివీడు రూరల్ పిఎస్ చి.మంగయ్య హెచ్‌సి ధర్మాజీగూడెం పిఎస్‌లను కుటుంబ సభ్యులతో కలిపి జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి,జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణి పూలమాలలు, శాలువలతో ఘనముగా సన్మానం చేసి సత్కరించి, జ్ఞాపికలను అంద చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ చేస్తున్న పోలీస్ డిపార్ట్మెంట్‌కు



సుమారు 40 సం.లు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పీ కే ప్రభాకర్ రావు,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీహరి రావు,ఆర్ఐ పవన్ కుమార్ ,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,పదవి విరమణ చేసిన పోలీస్ అధికారులు,వారి కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారుల ,సంఘం సభ్యులు నాగేశ్వరరావు,శానం రమేష్, బందారు నాని పాల్గొన్నారు.

## నీట్ అర్హతా పరీక్షను వెంటనే రద్దు చేయాలి

### – జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గణేష్



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వైద్య విద్యార్హతా పరీక్ష నిర్వహణకు, నియమించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ద్వారా జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ అర్హత పరీక్షను రద్దు చేయాలని, లీకేజీ కి పాల్పడిన వ్యవహారంపై సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తి చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని కేంద్ర ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు జీవితాలకు సంబంధించి ఎంతో జాగరుకతతోను,కఠిన నిబంధనలతో జరపాల్సిన నీట్ అర్హత పరీక్ష నిర్వహణ విషయంలో, లీకేజీకి పాల్పడడం దురదృష్టకరమన్నారు. ఈ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

## త్రాగునీటి సమస్యకు సత్వర చర్యలు : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎన్నికలకు ముందు చెప్పినట్టుగా శాసనసభ్యుడిగా ఎన్నికైన వెంటనే మంచినీటి కొరతను లేకుండా చేస్తానని అనడంతో వెంటనే అధికారులతో సమీక్షించి తాగునీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రానున్న రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించవలసిందిగా నియోజకవర్గం చుట్టుపక్కల త్రాగునీటి సమస్యలతో పాటు ఎదురవుతున్న సాధారణ అంశాల పై దృష్టి సారించా న్నారు. ముందుగా యుద్ధ ప్రాతిపదికన స్థానిక మిలట్రీ కాలనీ, వానపల్లిగూడెం, ముస్లిం కాలనీ, గణేష్ నగర్ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకొని పైపులైన్లు వేయడం మొదలెట్టసాగారు.

## డయేరియా నియంత్రణకు పటిష్ట ప్రణాళిక



**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో డయేరియా నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం స్టాప్ డయేరియా కాంపెయిన్ పై సోషల్ మీడియా ద్వారా అవగాహనకు పేస్ బుక్ పేజీ ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ వ్యాధి రాకుండా నివారణ చర్యలు ప్రధానమని, జిల్లాలో ఎవరూ డయేరియా బారిన పడకుండా " స్టాప్ డయేరియా కాంపెయిన్" ద్వారా జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో డయేరియా ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామన్నారు.

జిల్లాలోని గ్రామ/పట్టణ ప్రాంతాలలోని అన్ని మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం జరిగిందని, అన్ని మంచినీటి వనరులను క్లోరినేషన్ చేశామన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డయేరియా మందులతోపాటు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు సిద్ధం చేశామన్నారు. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమాన్ని జులై, 1వ తేదీ నుండి ఆగష్టు, 31 వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను ముందుగానే తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. విజయరాజు,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ప్రభృతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని, 25శాతం ఉచిత సీట్లు కేటాయించాలని సిపిఎం ఏలూరు కార్యదర్శి పి కిషోర్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం (డిఈఓ ఆఫీసు) వద్ద సిపిఎం పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఏలూరులో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ఏటా భారీగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నాయని అన్నారు. పేద విద్యార్థులకు ప్రైవేటు విద్యా సంస్థలలో 25శాతం ఉచిత సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా సీట్లు కేటాయించాలని అన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ప్రమాణాలను పాటించడం లేదని అన్నారు. తమ ఇష్టానుసారం యూనిఫారం, పుస్తకాలు, మెటీరియల్ అమ్ముకుని వ్యాపారం సాగిస్తున్నారని దుయ్యబట్టారు. విద్యార్థుల స్కూల్ కాలేజీ ఫీజుల కంటే వీటి ఖర్చే అధికంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం బుక్స్ మెటీరియల్ యూనిఫామ్ బ్యాగులు ఏవి ప్రైవేట్ విద్యాసంస్థలలో అమ్మకూడదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్య సంస్థల ఫీజుల నియంత్రణకు ఒక సమగ్ర




చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వి సాయిబాబు,బి జగన్నాథరావు,వివిఎన్ ప్రసాద్,ఎం ఇసాక్, జి శారద, చింతాడ వెంకటలక్ష్మి,వి లక్ష్మీ కుమారి,జి. ఏసుబాబు, నరసింహమూర్తి, సత్తిరాజు,ప్రభు, కిరణ్, మొహిద్దీన్, అంతోని, పార్టీ సీనియర్ నాయకులు కంది విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# బడికి పోదాంలో పాల్గొన్న కూటమి నాయకుల



**కుక్కునూరు.మేజర్ న్యూస్ :** కుక్కునూరు మండల కేంద్రంలో జిల్లా ఉన్నత పాఠశాలలో "బడికి పోదాం" కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు "స్టూడెంట్ కిట్లు"లను మండల టిడిపి అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు,జనసేన పార్టీ అధ్యక్షులు మొలిశెట్టి గంధర్ బిజెపి అధ్యక్షులు తూము వెంకన్న ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్య కమిటీ వైస్ చైర్మన్ ద్వారా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి మండల అధ్యక్షులు నాగు మాట్లాడుతూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఫిజికల్ సైన్స్,ఇంగ్లీషు పోస్టుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా అని చెప్పారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠశాలలో క్లాస్ ఫస్ట్ వచ్చిన వారికి10,116లు రూపాయలు,క్లాస్ సెకండ్ వచ్చిన 5,116 ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు గ్రామ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు,జనసేన ఉపాధ్యక్షుడు వెంకన్నబాబు, గోపి, నాగరాజు, పిచ్చుకహరిబాబు, బాలాజీ,పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పి.దుర్గమ్మ,వి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం 12 గంటలకల్లా 95 శాతం పెన్షన్లు అందించాలి

**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను జూలై ఒకటో తేదీ ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు సిబ్బందికి తెలిపారు. పంపిణీ చేసే సిబ్బందికి శనివారంమునిసిపల్ కౌన్సిలు హాలు నందు పురపాలక సంఘ కమీషనర్ అవగాహన కల్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఎన్.టి.ఆర్. భరోసా ఫించను స్కీము క్రింద వృద్ధాప్య, వితంతు,వికలాంగఇతర ఫించన్లుఏవిధముగా చెల్లించవలెనని నది, వారి నుండి తగు రశీదు పొందవలసిన ముఖ్యమంత్రి గారి సందేశంతో కూడిన హ్యాండ్ పాంప్లెట్ వారికి అందించవలసినదిగా ఆదేశించారు. ఫించన్లు సజావుగా పంపిణీ చేయవలసిందిగాను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించి 12 గంటలకు కల్లా 95శాతం టార్గెట్ పెట్టుకొని పూర్తి చేయవలసినదిగా ప్రతీ ఒక్కరిని ఆదేశించడం జరిగినది. ఎక్కువ మొత్తంలో ఫించన్ల



సొమ్ము డ్రా చేస్తున్నందు వలన చెల్లింపు సిబ్బందికి సెక్యూరిటీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయుచున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు సదరు ఫించను పంపిణీ గురించిముందు గానే వారికిసమాచారంఇవ్వవలసినదిగా సూచించినారు.

# వార్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ

## – పెన్షన్ పంపిణీ ప్రక్రియ ఏర్పాట్లపై ఆరా తీసిన కలెక్టర్ కె.వెట్రి సెల్వి



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ జూలై, 1 నుంచి ఇంటింటికి అందించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. శనివారం అమీనా పేట,శాంతినగర్ 94వ వార్డు సచివాలయం,ఏలూరు రూరల్ మల్కాపురం వార్డు సచివాలయాన్ని కలెక్టర్ సందర్శించి పెన్షన్ పంపిణీ ప్రక్రియపై సచివాలయ సిబ్బందిని వివరాలను ఆరా తీశారు. సచివాలయానికి సంబంధించి సిబ్బంది డ్రా చేసిన పెన్షన్ సొమ్ము, దాని భద్రతపై ఆరా తీశారు. పెన్షన్ దారులకు సొమ్ము అందజేసిన తర్వాత తీసుకోవల్సిన రశీదును సీరియల్ వారీగా కలెక్టర్ పరిశీలించారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని, ఆ యాప్ పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగియుండాలని సిబ్బందికి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను జూలై 1వ తేదీ నాడే పెన్షన్ దారులకు సొమ్మును అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం అమీనాపేటలోని సచివాలయ భవనంలో వున్న డివిజనల్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శిం చారు.కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి డా.ఆర్. విజయరాజు,నగరపాలక సంస్థ కమీషనరు యస్. వెంకటకృష్ణ, డిడివో ఎ.బి.వి.వి. లక్ష్మి, రూరల్ యంపిడివో బి. ప్రణవి, సచివాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రముఖపుణ్యక్షేత్రం ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారినీ హైకోర్టు న్యాయమూర్తి వెంకట జ్యోతిర్మయ ప్రతాప్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.వారికి దేవస్థాన అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకునే ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేశారు. దేవాలయ డిఇఓ, ఏఈఓ మెట్టుపల్లి దుర్గారావు స్వామివారి జ్ఞాపికను అందజేశారు.



## గంజాయి వాడకం నుండి యువతను కాపాడాలి

### – అమరావతి రాజధాని అంబాసిడర్ వైష్ణవి



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** యువతను గంజాయి మాదకద్రవ్యాల వినియోగం నుండికాపాడుకునేబాధ్యతఅందరిపైఉందని అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకిస్తూ యువతలో జాగృతి పరిచేందుకు ముదినేపల్లిజడ్పీఉన్నతపాఠశాలవిద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గంజాయి మాదకద్రవ్యాల వినియోగంతో ఎంతో యువశక్తి నిర్వీరమై పోతుందన్నారు.విద్యావేత్తలు,వ్యాపారవేత్తలు,సామాజికసంఘ సంస్కర్తలు,అధికారులు,తల్లిదండ్రులు దీనిపై నేటి యువతరాన్ని రక్షించుకోవాలన్నారు. ర్యాలీలో విద్యార్థులు,పాఠశాలసిబ్బంది,డాక్టర్ అంబుల మనోజ్ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద బోధనలు అనుసరణీయం : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం పెద్ద అమిరంలో వున్న వివేకానంద సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవంలో జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంస బోధనలు ఎంతో ప్రశాంతతను ఇస్తాయన్నారు. వివేకానంద సేవా సమితితో నాకు సుమారు 25 సంవత్సరాలు అనుబంధం ఉందనీ,హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఉన్న వివేకానంద సేవాసమితికి తరచూ వెళ్లడం జరిగేదని ఈ సందర్భంగా తెలిపారు. నేను ఎదుర్కొన్న క్లిష్టమైన పరిస్థితుల్లో వివేకానంద బోధనలు నాకు ఎంతో ధైర్యాన్నిచ్చాయని అన్నారు. వీలు అయినప్పుడల్లా భీమవరం వివేకానంద సేవ సమితికి వస్తానని తెలిపారు.తొలుత వివేకానంద సేవా సమితి ఆవరణలో నూతనంగా నిర్మించిన నివేదిత భవనాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు వి.శివ వర్మ, కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగ సాయి, నందమూరి రాజేష్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోకాదాలత్‌లో 1530 కేసులు రాజీ

**ఏలూరు,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోకాదాలత్ నందు 1530 కేసులు రాజీ చేయడం జరిగింది.వీటిలో 154 కేసులు సివిల్ కేసులు,129 వాహన ప్రమాద బీమా కేసులను, 1247 క్రిమినల్ కేసులను, 102 ప్రీలిటిగేషన్ కేసులను రాజీ చేయడం జరిగిందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ తెలియజేశారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టిని కలిసిన జేఏసి నేతలు



**పెంటపాడు,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను పశ్చిమగోదావరి జిల్లా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ జేఏసి వైస్ చైర్మన్ గొంగళ్ళమూడి ప్రసాద్ మద్దాల సుబ్బారావు చైర్మన్ జేఏసీ సభ్యులు గొర్రెల ఆనంద్, దుర్గారావు, మౌళిలు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం, 30 జూన్ 2024


# కృత్రిమ అవయవాలు పంపిణీ




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా అవసరమైన దివ్యాంగులకు సంస్థ కో ఆర్డినేటర్ డి.శ్రీనివాస్ రెడ్డి కృతిమ అవయవాలు అందజేశారు. ఈ సందర్బంగా డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా దివ్యాంగుల పునరవాస కేంద్రం ద్వార దివ్యాంగులకు అవసరమైనా సేవలు అందించడం జరుగుతుంది వాటిలో కృతిమ అవయవాలు, పిజియో దేరఫి, అడియోలజి, స్పీచ్ తెరఫి,యూ డీ ఐ డీ, నిరామయ హెల్త్ కార్డులు మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయి అని దివ్యాంగులు ఈ సేవలను ఉపయోగించుకోవలని సూచించారు.

# రాజీమార్గంతో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్




**భీమడోలు,మేజర్ న్యూస్. :** రాజీమార్గం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ సహకరిస్తుందని భీమడోలు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి టి ఎ ఎస్ ఎస్ రామాదిత్య రిషిక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శనివారం భీమడోలు కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 35 కేసుల కేసుల పరిష్కారం జరిగినట్టు కోర్టు అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా ఆరు సివిల్, 29 క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు.

# 3వ తేదీ నుండి మాధవాయిపాలెం ఫెర్రీ ప్రభుత్వ ఆధీనం

**– బకాయి చెల్లించని రెడ్డప్ప దవజీపై చర్యలకు జేఏసీ సిఫారసు**



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ఆధీనంలోని తూర్పు పశ్చిమగోదావరి జిల్లా పరిషత్తుల పర్యవేక్షణలో కొనసాగుతున్న మాధవాయిపాలెం పెర్రీని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఇరు జిల్లాల జేఏసీ నిర్ణయం తీసుకుంది. శనివారంపట్టణంలోనిమండల పరిషత్ కార్యాలయం ఎంపీపీచాంబర్లోఈసమావేశం జరిగింది. ఎంపీపీ మైలబత్తుల సోనీఅధ్యక్షతన జరిగిన సమావేశంలో గత పాటదారుడు రెడ్డప్ప దవేజీ 53 లక్షల13 వేల 458 రూపాయలు బకాయి ఉన్నట్లు తెలిపారు. ఎన్నిసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ కట్టకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గత మూడు రోజులుగా ఫోను కూడా లిఫ్ట్ చేయకుండా, అఖిలపక్ష సమావేశం ఉన్నప్పటికీ హాజరుకాకుండా ఉండటం వల్లఈవిషయంలోజిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మైలా బత్తుల సోనీ మాట్లాడుతూ వచ్చే నెల 3నుండి ప్రభుత్వం ఆధీనంలో పెర్రి నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు.ఎంపీడీవో ఎంవి రమణారావు మాట్లాడుతూ రెడ్డప్ప దవేజీకి చెందిన ఒక పంటు రేవులో ఉన్నట్లు దానిని స్వాధీనం చేసుకోవడంతో పాటు,జామీనుగా పెట్టిన ఇల్లును కూడా బకాయి కట్టే వరకు స్వాధీనం చేసుకోవలసిందిగా జిల్లా పరిషత్ సీఈవోకు నివేదిక అందిస్తామన్నారు.ఈసమావేశంలో జేఏసీ సభ్యులు అమలాపురం డిఎల్పిఓ బిరాజు,నర్సాపురం డిఎల్పిఓ యుఎస్ఎస్ శ్రీనివాస్, సఖినేటిపల్లి ఎంపీపీ మల్లికార్జునరావు, సఖినేటిపల్లి సర్పంచ్ రేవూరి రాజేశ్వరిమాట్లాడారు. మండల పరిషత్ సూపరెంటెంట్ వీరభద్రరావు, సీనియర్ అసిస్టెంట్ వాసుతదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగాలంక గ్రామాల ప్రజలకు ఉచిత ప్రయాణం పూర్వ నుండి కొనసాగుతుందని, టు వీలర్ పై వెళ్లే సఖినేటిపల్లి లంక గ్రామం వారికి కూడా ఉచిత ప్రయాణం కల్పించాలని కోరుతూ రేవూరు ఏసు నరసింహారాజు జేఏసీ సభ్యులకు వినతి పత్రం అందజేశారు.

# పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు



**పెదవేగి,మేజర్ న్యూస్ :** ప్రతి నెల మాదిరిగానే మండలంలో జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పెదవేగి ఎంపీడీవో ఏ వెంకటరమణ తెలిపారు. ఒకటవ తేదీ సోమవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ఇంటిదగ్గర ఉండాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. వాలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీకి ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. మండల వ్యాప్తంగా 12228 మంది లబ్ధిదారులకు 8 కోట్ల రూపాయల వరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# పాలకొల్లు వాసవి క్లబ్ సేవలు ఆదర్శం




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పట్టణంలో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా దొడ్డ మోహన్ రావు. వి.సి ఐ.జాయింట్ సెక్రెటరీ. గౌరవ అతిధి మానేపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా డాన్ టు డస్క్2024 సోషల్ యాక్టివిటీస్ లో భాగంగా అంధులకు చేతి కర్రలు. వీధి వ్యాపారులకు గొడుగులు.విద్యార్థులకు స్టేషనరీ కిట్స్. నేత్ర. అవయవదానాన్ని ప్రోత్సహించటం. 500 లీటర్ల వాటర్ ట్యాంకులు 2 ఒకటి జివిఎస్వి ఆర్.యం మున్సిపల్ ప్రైమరీ స్కూల్కు ఎంపీపీ స్కూలుకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాటూరి సోమేశ్వర వెంకట రామ్ కుమార్. సెక్రెటరీ మాఘం నారాయణరావు. కోశాధికారి మాఘం శ్రీనివాసరావు. ఎస్. కామేశ్వరరావు. ప్రవీణ్ భాను. ఇమ్మడి రాజేష్ మొదలైన క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు. అనంతరం వస్తు సామాగ్రిని బహుకరించారు.

## శ్రీ వై ఎన్ కళాశాలలో డేటా సైన్స్ కోర్స్ ప్రారంభం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వై.ఎన్. కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ స్థాయిలో డేటా సైన్స్ కోర్స్ను నూతనంగా ప్రారంభించారు. ఈ సంధర్బంగా శనివారం కళాశాలలోజరిగిన సభలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ,'ఈ నూతన విద్యా సంవత్సరంలో డిగ్రీ స్థాయిలో బి.యస్సీ. డేటాసైన్స్ కోర్స్ ను ప్రారంభించుటకు యూనివర్సిటీ అనుమతి లభించిందని, ఈ సంవత్సరం నుండే ఈ కోర్స్ నందు ప్రవేశాలు జరుగుతున్నాయని, ఈ కోర్స్ చేయడం వలన విద్యార్థులకు అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయనిఅన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో డేటా సైన్స్ అనేది బాగా ఉపయోగ పడుతుందని, సాఫ్ట్ వేర్ కంపెనీలలో దీనికి చాలా డిమాండ్ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, కళాశాల కార్యాలయ పర్యవేక్షణాధికారి తోట ఏడుకొండలు, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఎస్. యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెలుగు మహిళలకు చింతమనేని ఆత్మీయ సత్కారం



**పెదవేగి,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలో జరిగిన చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపు కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ తెలుగు మహిళల బృందం శనివారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యేకు తెలంగాణ తెలుగు మహిళలు బృందం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా తన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కృషి చేసిన, ఖమ్మం జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు మందపల్లి రజనీ సహా తెలుగు మహిళా విభాగం నాయకులు కామా అనిత, పల్లగాని రమ్య, మోదేపల్లి రమాదేవి, వెలగపూడి విజయలక్ష్మి తదితర తెలుగు మహిళలకు పుట్టింటి కానుకను తలపించేలా పసుపు కుంకుమ,చీరలు అందించి వారిని ఘనంగా సత్కరించారు. ఎన్నికల వేళ తనకోసం ఎంతో కృషి చేసిన ప్రతి తెలుగు మహిళకు ఒక అన్నలాగా ఎల్లపుడూ అండగా ఉంటాను అని, అభిమానానికి రాష్ట్ర సరిహద్దులు అడ్డుగోడలు కాలేవు అని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# భక్తులను అలరించిన కోలాట నృత్యం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి శుక్రవారం సాయంత్రం కాలనాటికన వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో విశ్రాంతి తీసుకొని వేకువ జాము నుండి క్యూలైన్లో బార్లు తీరారు.అలాగే శ్రీవారి కళాతోరణం వద్ద ప్రొద్దుటూరు వాస్తవ్యులు రామకృష్ణ బాబు, జె సాయి భారత్, బండి మల్లికా ఆధ్వర్యంలో 222 మంది బాలబాలికలతో వివిధ వేషధారణలతో కోలాటం నృత్యాన్ని ప్రదర్శించారు.భక్తులు కోలాటం నృత్యాలు తిలకించారు.దేవస్థాన అధికారులు వారికి అన్ని ఏర్పాట్లను నిర్వహించారు.

# అధికారుల నిర్లక్ష్యమే రైతు ప్రాణం తీసింది

**– కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** కరెంటు తీగలు తొలగించాలని పలుసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యమే తన భర్త ప్రాణం తీసింది అని కౌలు రైతు భార్య తానేటి మరియమ్మ వాపోయారు. శనివారం వడలి గ్రామంలో కరెంట్ షాక్ తో చనిపోయిన కౌలు రైతు కుటుంబాన్ని కలసిన కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా మృతుడు తానేటి గంగయ్య కుమారుడు సోమేశ్వరరావు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా ఉపయోగం లేని విద్యుత్ వైర్లను తొలగించాలని రైతులు పలుసార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు పెడచెవిన పెట్టారని తెలిపారు. పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు తన తండ్రి పట్ల యమపాశంగా మారిందన్నారు. మృతుడు గంగయ్య పై చనిపోయిన పెద్ద కుమారుడి భార్య, కొడుకు, కూతురు ఆధారపడి ఉన్నారని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు కట్టించి ఇవ్వాలని,నష్ట పరిహారం చెల్లించాలని అలాగే ఇంకా గతంలో విద్యుత్ ఘాతం మృతులు ఉన్నందున శాఖపరమైన విచారణ చేపట్టాలని సుబ్బరాజు డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, తొంటా సత్యనారాయణ, ఆవుల శ్రీనివాస్, రుద్ర రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న సేవలో జనసేన ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ మల్లినీడి తిరుమలరావు శనివారం ఉదయం ఆలయానికి విచ్చేసి స్వామివార్లను అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు.

అనంతరం స్థానిక వైష్ణవి ఫంక్షన్ హాల్ వద్ద తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు ఆయనకు దుస్సాలువ కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూరాకుల బుజ్జి, ఇమ్మడి రత్నాజీ, గువ్వల మావుళ్ళరావు, రేవూరి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ కెమెరా దినోత్సవ వేడుకలు



**కైకలూరు,మేజర్ న్యూస్:** జాతీయ కెమెరా దినోత్సవం సందర్భంగా కైకలూరు నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్టేషన్ రోడ్లో గల లూయిస్ డాగ్ రే విగ్రహానికి పూలమాలలు సమర్పించి స్వీట్లు పంచారు. నేటితరం యువతకు ఎంతోమంది కి కెమెరా నే తమ జీవన ఆధారం అయ్యిందని, ఫోటోగ్రఫీని వృత్తిగా చేసుకుని తమ నైపుణ్యంతో ముందుకు సాగుతున్నారు. అధిక రేట్లు పెట్టి కెమెరాలు కొనుగోలు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించవలసిన అవసరం ఉందని మాజీ అధ్యక్షులు కే.సుమంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి సాగర్ బాబు, గౌరవ అధ్యక్షులు టి ఎన్ ఆచారి, ఉపాధ్యక్షుడు ఎస్ సుబ్రహ్మణ్యం, సిహెచ్ ప్రేమ్ కిరణ్ కే బాలాజీ,నరేంద్ర, సతీష్, కిరణ్, టీ. జగదీష్, హర్ష, వెంకట్, బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అధ్యాపకులు టెక్నాలజీని ఆధునికరించుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** ఇంజనీరింగ్ విద్యలో కంప్యూటర్స్ విద్యకు విద్యార్థులు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున అధ్యాపకులు ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ సాఫ్ట్వేర్ రంగ నిపుణులు సీనియర్ ఇంజనీర్ బ్లాక్ చైన్ క్లౌడ్ డెవలపింగ్ నిపుణులు పి ప్రదీప్ కుమార్ అన్నారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఇంటర్నెట్ ఆఫ్ కింగ్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ ఇంక్లూడింగ్ బ్లాక్ చైన్ టెక్నాలజీ) విభాగం ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ బ్లాక్ చైన్ అంశంపై వారం రోజులపాటు జరిగిన అధ్యాపక శిక్షణ శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి సి ఐ సి హెడ్ డాక్టర్ కె.వి. కృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు మాట్లాడుతూ తమ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, అధ్యాపకులు నూతన టెక్నాలజీని అధ్యయనం చేసేందుకు ఎక్కువ అవకాశాలు కూడా కల్పిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్, డాక్టర్ రవి కిరణ్ వర్మ, డాక్టర్ డిఎన్ఎస్బి కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందించారు.

# వైసిపి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కూటమి నాయకులు



**కైకలూరు, మేజర్న్యూస్:** మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరావు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఎన్డిఏ కూటమి నాయకులు. మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరావు ఎన్డిఏ ప్రభుత్వంపై , శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున ద్వజమెత్తారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు దెయ్యాలు వేదాలు వల్లీస్తున్నట్లు వుంది. నాగేశ్వరరావు మాటలు.గత ప్రభుత్వంలో వాళ్ళు వాళ్ళ అనుచరులు చేసిన అక్రమాలు, అన్యాయాలు వాళ్ళు మరచిపోయిన. కూటమి నాయకులు మర్చిపోలేదు అని అందుకే భారీ ఓటమి పాలయ్యారు అని వ్యాఖ్యనించారు.కులం, మతం, రాజకీయ పార్టీలు చూడకుండా ప్రజా పాలన చేసాం అని అంటున్న మీరు ఎవరికి ఏం ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా తమ స్వలాభం కోసం ఎన్ని అరాచకాలు చేసారో ప్రజలకి తెలుసు కాబట్టే మీరు మాజీ అయ్యారని అన్నారు. కలిదిండి పాలిటెక్నిక్ కళాశాల గురించి మాట్లాడే హక్కు నీకు లేదు ఎందుకంటే కలిదిండి పాలిటెక్నిక్ కళాశాల మా పార్టీ అధికారం లో వున్నప్పుడు మంజూరు చేయించాము. కలిదిండి వంతెన కు నిధులు మంజూరు చేపించలేని మీరు అంత పెద్ద పాఠశాల కు నిధులు తెచ్చాము అని మీరు అనుకోవటం హాస్యాస్పదంగా వుంది అన్నరు. కైకలూరు కోరుకొల్లు రోడ్డులో మీరు చేసిన అక్రమానికి పంచాయితీకి చాలా నష్టం వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

## కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** కృష్ణా డెల్టాకు సార్వా సాగుకు సాగునీరు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏలూరు శివారు సుంకరివారితోట పంట భూములలో రైతులు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. కృష్ణా డెల్టాకు సాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఖరీఫ్ సాగు సమయం నెలరోజులు దాటిపోయినా జులై నెల వస్తున్నా కృష్ణా డెల్టా భూములకు సాగునీరు విడుదల చేయకపోవడం నారుమళ్లు వేసుకోవడానికి కూడా అవకాశం లేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సాగునీరు విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిన్ని పోతురాజు, బైరెడ్డి లక్ష్మణరావు, అన్నం రెడ్డి రంగారావు,ఆకిరి నాగరాజు,పిట్టా రమణ,తలారి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయలోక్ అదాలతో 184 కేసులు రాజీ




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ,పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం కోర్టు సముదాయంలో తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ,11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాష, 5 బెంచ్ లుగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కే .మాధవి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ కరుణశ్రీ, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుంధతి, 2వ అదనపు సివిల్ జడ్జి అన్నామణి జ్యుడీషియల్ మెంబర్లగా వ్యవహరించగా బి.వేంకటేశ్వరరావు, ఎస్ విజయ్ కృష్ణ, జే. సురేష్ కుమార్, కె వి వి సత్యనారాయణ, టీ. మురళీకృష్ణ అడ్వకేట్ మెంబర్లు గా ఐదు బెంచీలకు వ్యవహరించారు. ఈ ఆదాలత్తో మొత్తం 184 పెండింగ్ కేసులు రాజీ అయ్యాయి, అందులో 34 సివిల్ కేసులు, 141 క్రిమినల్ కేసులు, 9 మోటారు వాహన ప్రమాద భీమా కేసులు, 19 బిఎస్ఎన్ ఫ్రీ లిటిగేషన్ కేసులు, 7 బ్యాంకుల ఫ్రీ లిటిగేషన్ కేసులు రాజీ అయ్యాయి. బార్ అసోసియేషన్ అధ్యక్షులు దూలం విజయకుమార్ సీనియర్, జానియర్ లాయర్లు, కక్షిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు ధర్మపురి మృతికి సంతాపం



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మంత్రి గా, ఎంపీ గా పీసీసీ అధ్యక్షునిగా సేవలు అందించిన ధర్మపురి శ్రీనివాస్ మృతికి ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామమోహనరావు సంతాపం తెలిపారు.తన ప్రగాఢ సానుభూతిని వారి కుటుంబ సభ్యులకు తెలియపరిచారు. శ్రీనివాస్ తో తనకు గల స్నేహబంధాన్ని గుర్తు చేసుకుంటూ డి. శ్రీనివాస్ పీసీసీ అధ్యక్షునిగా వున్న కమిటీకి తాను సెక్రటరీగా పని చేశానని, వారు పీసీసీ అధ్యక్షునిగా వున్నా సమయంలో జిల్లాలో వచ్చిన వరదలలో ఉండి, ఆకివీడు,భీమవరం లలో పర్యటించినపుడు ఆయనతో కలసి పనిచేసానని, వారు గొప్ప కార్యదక్షత గల వ్యక్తి అని కొనియాడారు.